# ఆపదలు మరియు అపాయముల నుండి తప్పించుకొనినవారు

1. ఏలాము రాజైన కదొర్లాయోమెరునుండి తప్పించుకొనిన యొకడు వచ్చి లోతును, అతని ఆస్తిని  కదొర్లాయోమెరు పట్టుకొని పోయెనని అబ్రాహామునకు చెప్పెను.     ఆదికాండము 14:12, 13
2. సొదొమపై కుమ్మరింపబడిన దేవుని అగ్నిగంధకములనుండి లోతు తప్పించుకొనెను.       ఆదికాండము 19:17-20
3. ఎగ్లోనును చంపిన తరువాత ఏహూదు తప్పించుకొని శెయీరాకు పారిపోయెను. న్యాయాధిపతులు 3:26
4. హాసోరు రాజగు యాబీను సేనాధిపతియైన సీసెరా  దెబోరా, బారాకులనుండి తప్పించుకొని కేవలము యాయేలుచే చంపబడుటకు ఆమె గుడారమునకు పారిపోయెను.       న్యాయాధిపతులు 4:17
5. నలుగురు యోబు సేవకులు తప్పించుకొని ఒకని తరువాత ఒకరు యోబు యొద్దకు వచ్చి జరిగిన నష్టమునుగూర్చి చెప్పిరి.       యోబు 1:13-19
6. దావీదు అనేక సందర్భములలో అపాయములనుండి తప్పించుకొనెను.
   అ. సౌలు తన ఇంటిలో యీటె విసిరినప్పుడు.     1 సమూయేలు 19:10
   ఆ. సౌలు దావీదును చంప ప్రయత్నించుచున్నాడని మీకాలు యెరిగి అతనిని ఇంటి కిటికీద్వారా  క్రిందకు దించగా సమూయేలుయొద్దకు పారిపోయినప్పుడు.       1 సమూయేలు 19:12-18

ఇ. గాతు రాజైన ఆకీషునుండి తప్పించుకొని అదుల్లాము గుహలోనికి పారిపోయినప్పుడు. 1 సమూయేలు 22:1

ఈ. కెయిలా కాపురస్థులు తనను సౌలునకు అప్పగించెదరని దావీదు తెలుసుకొని అచ్చటినుండి పారిపోయినప్పుడు. 1 సమూయేలు 23:13

7. యుద్ధమందు ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులను జయించగా అమాలేకీయుడైన ఒక యౌవనస్థుడు సౌలు దండునుండి తప్పించుకొని దావీదు నొద్దకు వచ్చి సౌలు ఏవిధముగా చనిపోయెనో వివరించి చెప్పెను. 2 సమూయేలు 1:3

8. రక్షకుడైన యేసును చంపవలెనని దుష్టులైన పరిసయ్యులు ప్రయత్నించినప్పుడు ఆయన తప్పించుకొనిన సందర్భములు :

అ. నజరేతులో బోధించిన తరువాత. లూకా 4:28-30

ఆ. యెరూషలేములో బోధించిన తరువాత. యోహాను 10:39

9. రోమా చెరసాలనుండి పేతురు తప్పించుకొనెను. అపొ.కా. 12:7

10. పౌలును యూదులు చంపవలెనని ఆలోచించుచుండగా శిష్యులు పౌలును ఒక గంపలో ఉంచి యెరూషలేము ప్రాకారము పైనుండి క్రిందకు దించగా అతడు తప్పించుకొని పారిపోయెను. అపొ.కా. 9:25; 2 కొరింథీయులకు 11:33

11. విశ్వాసులందరు ప్రస్తుతకాల శోధనలనుండి తప్పించుకొనవలెను. 1 కొరింథీయులకు 10:13

12. విశ్వాసులందరు భవిష్యత్తులో రాబోవు ఉగ్రతనుండి తప్పించుకొనెదరు. 1 థెస్సలొనీకయులకు 5:9